ఇంద్రవెల్లిలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ తీస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌లో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న మున్నూరుకాపు సంఘం సభ్యులు

హంతకులను కఠినంగా శిక్షించాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 18 : వివిధ పార్టీల ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తెలంగాణ తల్లిచౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కొవ్వొత్తులతోర్యాలీ తీశారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరస తెలిపారు. హత్యకు గురైన వైద్య విద్యార్థిని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, మాజీ ఎంపీపీ పోటే శోభాబాయి, పీహెచ్‌సీ వైద్యుడు శ్రీకాంత్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మసూద్, మిర్జా జిలానీబేగ్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్కా బాపురావ్, షేక్ సుఫియాన్, రహీమ్, దత్తా, గేడం శ్యామ్ సుందర్, నాయకులు సుంకట్‌రావ్, జితేందర్, టేహరే గణేశ్, మరప రాజు, తదితరులు పాల్గొన్నారు.

తాలుకా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ఎదులాపురం, ఆగస్టు 18 : కోల్‌కతా ఆర్జీ కార్ హాస్పిటల్‌లో వైద్యురాలిపై జరిగిన ఘటనకు నిరసనగా తాలూకా మున్నూరుకాపు సంఘం, తాలుకా మహిళా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో మున్నూరుకాపు మహిళా సంఘం అధ్యక్షుడు దేశెట్టి ప్రభ, ప్రధాన కార్యదర్శి జోగు రమణి, తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కాళ్ల విఠల్ ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, మహిళా సభ్యులు జోగు శైలజ, పసుల రమ, వడ్డరపు లలిత, ముత్యాల మంజుల, ఆరె నవనీత, దేశెట్టి సొజన్య, బండారి అనూష, రౌతు శ్రీలత, కీర్తి సుజాత, బండారి సుధ, కలాల కావ్య మెంగవార్ ప్రేమల పాల్గొన్నారు.

దుండగులను పట్టుకొని ఉరి తీయాలి

మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్

ఎదులాపురం, ఆగస్టు 18 : కోల్‌తాలో వైద్యురాలిని హత్యాచారం చేసిన హంతకులను వెంటనే పట్టుకొని ఉరి తీయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. ఆదివారం జిల్లా రిమ్స్ ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, కార్మికులు వెంకటేశ్, శ్రీను, కమలమ్మ, మంగమ్మ, సంగీత నర్సింగ్ పాల్గొన్నారు.

రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయద్దు

ఎదులాపురం, ఆగస్టు 18: రైతు రుణమాఫీ ఆశ చూపించి రైతులను రోడ్లపై లాగడం రాష్ట్ర ప్రభుత్వానికి వారి ఆత్మ గౌరవంపై సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బ కొట్టారని బీఆర్ఎస్ రైతు బంధు సమితి అధ్యక్షుడు రోకండ్ల రమేశ్ కోరారు. ఆదివారం ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ చేసేంత వరకూ కాంగ్రెస్ నాయకులను గ్రామస్తులు, రైతులు నిలదీయాలన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీని సోనియమ్మ జన్మదినం డిసెంబర్ 9న చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కొందరికే రుణమాఫీ చేసి నేడు రైతులను రోడ్లపైకి లాగడం రైతుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించారని మండిపడ్డారు. రైతులకు పూర్తి స్థాయిలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ మాజీ ఎంపీపీ గంద్రత్ రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుమ్ర రాజు, బట్టు సతీశ్. తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 5.5 మిల్లీ మీటర్ల వర్షపాతం

నిర్మల్ అర్బన్, ఆగస్టు 18 :నిర్మల్ జిల్లాలో గడిచిన 24 గంటల్లో సగటున ఆయా మండలాల్లో 5.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.జిల్లాలో అత్యధికంగా మామడ మండలంలో 63.8 మిల్లీ మీటర్లు, అత్యల్పంగా పెంబిలో 0.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. తానూర్‌లో 0.8, దిలావర్‌పూర్ 5.4, సారంగాపూర్ 0.6, ఖానాపూర్ 30.2, మీటర్ల వర్షపాతం నమోదు కాగా మిగతా మండలాల్లో వర్షపాతం నమోదు కాలేదని తెలిపారు.

అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

ఎదులాపురం, ఆగస్టు 18 : బహుజనుల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని సమత ఫౌండేషన్ అధ్యక్షుడు అనిల్ సాన్దే అన్నారు. ఆదివారం అశోక బుద్ధ విహార్‌లో మహాకవి వామన్ కర్దక్ 102వ జయంతిని పురస్కరించుకొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కైలాష్‌నగర్‌లోని అశోక్ బుద్ధ విహార్‌లో కవి సమ్మేళనం నిర్వహించారు. జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి కవులు పాల్గొని తమ కవిత్వాలను వినిపించారు. ముందుగా అంబేద్కర్, కవి వామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ ప్రతినిధులు తుకారాం, దయానంద్, తెలంగ్ సిద్ధార్థ్, విఠల్, సంగీత, కుశ్వర్తబాయి, ఉజ్వల, త్రిశుల పాల్గొన్నారు.

రోడ్లపై మురుగు నీటితో ఇబ్బందులు

బైంసాలో బ్రిడ్జిపై పారుతున్న మురుగునీరు

బైంసా, ఆగస్టు, 18: బైంసాలో ఆదివారం గంట పాటు వర్షం కురిసింది. ఎడతెరపి లేకుండా కురిసిన వానకు రోడ్లపైకి వరద నీరు, మురుగునీరు రావడంతో కుభీర్ చౌరస్తాలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బాసరకు వెళ్లే మార్గంలో బ్రిడ్జిపైన మురుగునీరు ప్రవహించడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తాయి.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశంలో జడ్పీఎస్ఎస్ కుంటాల 2004-05 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

కుంటాల, ఆగస్టు 18: కుంటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరంలో పదవ తరగతి చదివిన బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ముందు ఫొటోలు దిగి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు బీ.లక్ష్మణ్‌రావు, భూమన్న యాదవ్, రాజేశ్వర్, పాల్గొన్నారు.

సృజన విద్యా నిలయంలో..

కుంటాల మండల కేంద్రంలోని సృజన విద్యా నిలయంలో ఆదివారం 2014-2015 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరపడం జరిగింది.

సృజన విద్యానిలయం 2014-15 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

అనాథ బాలికకు ఆర్థిక సాయం

సాయం అందిస్తున్న కిరణ్‌కుమార్ కుమ్రేవార్ ఫౌండేషన్ ప్రతినిధులు

తానూర్, ఆగస్టు 18 : తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన బెల్‌తారోడా గ్రామానికి చెందిన దుర్గ అనే బాలికకు కిరణ్ కుమ్రేవార్ ఫౌండేషన్ అక్కున చేర్చుకున్నది. బెల్‌తారోడాకు చెందిన గంగామణి భర్త మృతి చెందడంతో కూతురిని పోషించుకుంటూ ఉంటున్నది. గంగామణి ఆదివారం మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నది. వారి దుర్గ అనాథగా మారింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ కిరణ్‌కుమార్ తన ఫౌండేషన్ తరపున రూ.10 వేల నగదును ఫౌండేషన్ ప్రతినిధులు సీహెచ్ శ్రీనివాస్, మహేశ్, రాజు, దత్తాద్రి, తదితరులు బాలికకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమ్రేవార్‌ను పలువురు అందజేశారు. బాలిక దుర్గకు అండగా ఉంటామని ప్రతినిధులు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై తీర్పు రాజ్యాంగ విరుద్ధం

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

కుంటాల, ఆగస్టు, 18 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కుంటాల మండల అధ్యక్షుడు మగ్గిడి దిగంబర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఏడుగురు సభ్యులతో ధర్మాసనం ఇచ్చిన తీర్పును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మగ్గిడి దిగంబర్, ఉపాధ్యక్షులుగా మట్టదిగంబర్, ముద్ద భోజన్న, ప్రధాన కార్యదర్శిగా రాజ్‌కుమార్, కార్యదర్శిగా బొమ్మలు జగదీశ్, కోశాధికారిగా వాడేకర్ గంగాధర్, సలహాదారులు పరశురాం, డాక్టర్ నవీన్, గౌరవ అధ్యక్షుడు వినోద్, పురుషోత్తం, సభ్యులు భీమన్న, సాయిలు, మట్ట కృష్ణ, గౌతమ్, లక్ష్మణ్, వాడేకర్ బాబు, వీడీసీ గజ్జారాం, మట్ట భూషణ్, తుమ్మల గంగాధర్, ఐటీ రాజ్‌కుమార్, పెద్దోళ్ల నాగేశ్, రాజేశ్, పెద్దల మహిపాల్, గజ్జారాం, సాయన్న, భీమా, గాజ్జరాం, సాయన్న, పసుల నవీన్‌ను ఎన్నుకున్నారు.